TELANGANA RISING 2047


RNI.No. TELTEL/2010/32434

ఆక్టోపస్ తెలంగాణ

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 172 | శుక్రవారం 06 నవంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



‘ప్రతిసారీ ఫెయిల్.. ప్రతిసారీ కొత్త సాకు’..

రాహుల్ గాంధీపై సీఎం యోగి సెటైర్స్..

ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్ రాజ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో గురువారం నిర్వహించిన ‘ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. అరాచకాన్ని తొలగించండి’ పాదయాత్రలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఉత్తరప్రదేశ్‌కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, పార్టీ పదాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పాదయాత్ర అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం యోగి ఆదిత్యనాథ్ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష కూటమిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజకీయాల్లో ఎదురవుతున్న వైఫల్యాలకు బాధ్యత తీసుకోకుండా ప్రతిసారీ కొత్త కారణాలు వెతుక్కుంటున్నారంటూ విమర్శించారు.



ఢిల్లీలో కుప్పకూలిన మూడంతస్తుల భవనం..

శిథిలాల కింద పలువురు!

: దేశ రాజధాని ఢిల్లీలో గురువారం ఉదయం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. పాత ఢిల్లీలోని చావ్డీ బజార్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మూడు అంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. చావ్డీ బజార్ మెట్రో స్టేషన్ సమీపంలోని గలీ సితారా వద్ద ఉదయం ఈ ఘటన జరిగినట్లు సమాచారం. భవనం కూలిపోవడంతో భారీగా శిథిలాలు రోడ్డుపై పడిపోయాయి. ఈ ప్రమాద సమయంలో పలువురు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఒక్కసారిగా భవనం కూలిపోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు



జ్ఞానేశ్‌పై విచారణకు కేరళం

హోంమంత్రి ఆదేశం

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై వచ్చిన రూ.2కోట్ల లంచం ఆరోపణలపై ప్రాథమిక విచారణ జరపాలని కేరళం హోంమంత్రి రమేశ్ చెన్నితల విజిలెన్స్ విభాగాన్ని ఆదేశించారు. 2006లో కేరళంలో ‘కేరళ స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్ట్’ ‘(కెఎ?సటీపీ) కింద రోడ్డు నిర్మాణ పనులు జరిగాయి. ఆ సమయంలో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పీడబ్ల్యూడీ) కార్యదర్శిగా పనిచేసిన జ్ఞానేశ్ కుమార్, ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన రూ.17 కోట్ల బిల్లులను క్లియర్ చేయడానికి రూ.2 కోట్ల లంచం డిమాండ్ చేశారని సాజన్ అనే కాంట్రాక్టర్ హోంశాఖకు ఫిర్యాదు చేశారు.

ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలపై

కేంద్రం హామీ..



దిగుమతి సుంకాలపై తెలంగాణ ఆందోళనలను పరిగణనలోకి

ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సుంకాల సమీక్ష చేస్తాం

దిగుమతి సుంకాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం

రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడేది లేదు

తుమ్మలకు ప్రల్హాద్ జోషి లేఖ

మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కేంద్ర మంత్రి ప్రల్హాద్ జోషి లేఖ రాశారు. ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలపై తెలంగాణ ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్రమంత్రి తెలిపారు. క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని గతంలో మంత్రి తుమ్మల కోరిన విషయం తెలిసిందే. గతంలో 44 శాతంగా ఉన్న దిగుమతి సుంకం ప్రస్తుతం 11 శాతానికి తగ్గింది. దిగుమతి సుంకం తగ్గింపుతో దేశీయ ఆయిల్ పామ్ రైతులకు నష్టం జరిగే ప్రమాదం ఉందని, చౌక దిగుమతులతో దేశీయ రైతులకు గిట్టుబాటు ధర దక్కదని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులకు ఇప్పటికే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తులు చేశారు.

2 లో..



అయ్యప్ప సొసైటీలో సర్వే చేయాలి..

రేవంత్ ప్రభుత్వానికి కవిత డెడ్‌లైన్



ఖానామెట్‌లోని అయ్యప్ప సొసైటీలో సర్వే చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. అందుకోసం రేవంత్ ప్రభుత్వానికి నెల రోజులు సమయం ఇస్తున్నామన్నారు. అయ్యప్ప సొసైటీలో ఇల్లు కొని ఎవరూ నష్టపోవద్దని ప్రజలకు సూచించారు. ఈ అయ్యప్ప సొసైటీలో రిజిస్ట్రేషన్లు ఉండవని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ సొసైటీలో 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని వివరించారు. మాట్లాడుతూ.. అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

గాంధీభవన్‌లో సమావేశానికి

దామోదర డుమ్మా.. వెనుదిరిగిన మహేశ్ గౌడ్



మంత్రి దామోదర రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మధ్య జరిగిన వివాదాన్ని పరిష్కరించేందుకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సిద్ధమయ్యారు. వీరిరువురినీ ఈరోజు గాంధీభవన్‌కు రావాల్సిందిగా పిలిచారు. అయితే తాను రావడం లేదంటూ మంత్రి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

అక్రమంగా అండాల

సేకరణ కేసు.. 22 ఫెర్టిలిటీ సెంటర్లపై పోలీసుల ఆరా



సింగరేణి కార్మికులకు కేంద్రం

గుడ్‌న్యూస్.. రూ.1.10 లక్షల దీపావళి బోనస్



‘ప్రతిసారీ ఫెయిల్.. ప్రతిసారీ కొత్త సాకు’.. రాహుల్ గాంధీపై సీఎం యోగి సెటైర్స్..

ఇంటర్నెట్ డెస్క్:

ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్ రాజ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో గురువారం నిర్వహించిన ‘ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. అరాచకాన్ని తొలగించండి’ పాదయాత్రలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఉత్తరప్రదేశ్‌కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, పార్టీ పదాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పాదయాత్ర అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం యోగి ఆదిత్యనాథ్ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష కూటమిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజకీయాల్లో ఎదురవుతున్న వైఫల్యాలకు బాధ్యత తీసుకోకుండా ప్రతిసారీ కొత్త కారణాలు వెతుక్కుంటున్నారంటూ విమర్శించారు. రాహుల్ గాంధీ పరిస్థితి పదేపదే పరీక్షల్లో ఫెయిలవుతూ, ప్రతిసారీ తన వైఫల్యానికి కొత్త సాకు చెప్పే గ్రామీణ విద్యార్థిలా తయారైందని ఎద్దేవా చేశారు.తన విమర్శలకు ఆసక్తికరమైన ఉదాహరణను జోడిస్తూ.. సీఎం యోగి ఓ కథను సభలో వివరించారు. ఒక గ్రామంలో ఓ విద్యార్థి పదేపదే పరీక్షల్లో ఫెయిల్ అవుతుంటాడని.. అయితే ప్రతిసారీ తన వైఫల్యానికి వేర్వేరు కారణాలు చెబుతుంటాడని పేర్కొన్నారు. మొదటిసారి ఫెయిలైనప్పుడు మాస్టారు తన జవాబు పత్రాన్ని మార్చేశారని చెబుతాడని.. రెండోసారి పరీక్షలో సిలబస్‌కు సంబంధం లేని ప్రశ్నలు వచ్చాయని సాకు చెబుతాడని వివరించారు. మూడోసారి పెన్నులో సిరా అయిపోయిందని.. నాలుగోసారి తన ముందు కూర్చున్న విద్యార్థి వేగంగా రాయడం వల్ల తన దృష్టి మరలిందని చెప్పుకుంటాడని వ్యంగ్యంగా వివరించారు. ఈ కథ ద్వారా రాహుల్ గాంధీ రాజకీయ వైఖరిని.. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నం చేశారు. ప్రతి ఓటమికి కొత్త కారణాలు వెతుక్కోవడం కాకుండా, వైఫల్యాలకు బాధ్యత వహించాలని ప్రతిపక్ష నేతలకు పరోక్షంగా చురకలు అంటించారు.

ఢిల్లీలో కుప్పకూలిన మూడంతస్తుల భవనం.. శిథిలాల కింద పలువురు!

న్యూఢిల్లీ,

: దేశ రాజధాని ఢిల్లీలో గురువారం ఉదయం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. పాత ఢిల్లీలోని చావ్డీ బజార్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మూడు అంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. చావ్డీ బజార్ మెట్రో స్టేషన్ సమీపంలోని గలీ సితారా వద్ద ఉదయం ఈ ఘటన జరిగినట్లు సమాచారం. భవనం కూలిపోవడంతో భారీగా శిథిలాలు రోడ్డుపై పడిపోయాయి. ఈ ప్రమాద సమయంలో పలువురు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఒక్కసారిగా భవనం కూలిపోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక, రెస్క్యూ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని గుర్తించి సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సహాయక చర్యల కోసం నీటి ట్యాంకర్లు, రెస్క్యూ వాహనాలతో పాటు కనీసం ఆరు అగ్నిమాపక బృందాలను అక్కడికి పంపించినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాలను తొలగిస్తూ లోపల ఎవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో గాలింపు చేపడుతున్నారు. మరోవైపు సీనియర్ అధికారులు స్వయంగా ఘటనా స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భవనం కూలిపోవడానికి గల కారణాలు, ప్రమాద సమయంలో భవనంలో ఎంతమంది ఉన్నారు, ఎంతమంది గాయపడ్డారు అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

జ్ఞానేశ్‌పై విచారణకు కేరళం హోంమంత్రి ఆదేశం

తిరువనంతపురం,

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై వచ్చిన రూ.2కోట్ల లంచం ఆరోపణలపై ప్రాథమిక విచారణ జరపాలని కేరళం హోంమంత్రి రమేశ్ చెన్నితల విజిలెన్స్ విభాగాన్ని ఆదేశించారు. 2006లో కేరళంలో ‘కేరళ స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్ట్’ ‘(కేఎ?సటీపీ) కింద రోడ్డు నిర్మాణ పనులు జరిగాయి. ఆ సమయంలో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పీడబ్ల్యూడీ) కార్యదర్శిగా పనిచేసిన జ్ఞానేశ్ కుమార్, ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన రూ.17 కోట్ల బిల్లులను క్లియర్ చేయడానికి రూ.2 కోట్ల లంచం డిమాండ్ చేశారని సాజన్ అనే కాంట్రాక్టర్ హోంశాఖకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టుతో ముడిపడి ఉన్న మలేషియాకు చెందిన కన్సల్టింగ్ ఇంజనీర్ ‘లీ సీ బీన్’ ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఆయన రాసిన సూసైడ్ నోట్‌లో కూడా ఈ లంచం వ్యవహారానికి సంబం?ధించిన ప్రస్తావన ఉందని తెలిపారు. ఈ ఆరోపణలపై న్యాయ సలహా తీసుకున్న హోం మంత్రి రమేశ్ చెన్నితల విచారణకు ఆదేశించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా, ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్ల (ఈసీల)కు కల్పించిన చట్టపరమైన రక్షణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్(ఈసీఐ)లకు నోటీసులు జారీ చేసింది. అభిప్రాయాన్ని చెప్పాలని ఆదేశించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం-2023లోని సెక్షన్ 16 రాజ్యాంగబద్ధతను పిటిషనర్ సవాల్ చేశారు. విధుల్లో భాగంగా సీఈసీ, ఈసీలు తీసుకునే నిర్ణయాలు, చర్యలపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదు కాకుండా.. కోర్టులు విచారణ చేపట్టకుండా సెక్షన్ 16 రక్షణ కల్పిస్తుంది.

అయ్యప్ప సొసైటీలో సర్వే చేయాలి.. రేవంత్ ప్రభుత్వానికి కవిత డెడ్‌లైన్

హైదరాబాద్,

ఖానామెట్‌లోని అయ్యప్ప సొసైటీలో సర్వే చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. అందుకోసం రేవంత్ ప్రభుత్వానికి నెల రోజులు సమయం ఇస్తున్నామన్నారు. అయ్యప్ప సొసైటీలో ఇల్లు కొని ఎవరూ నష్టపోవద్దని ప్రజలకు సూచించారు. ఈ అయ్యప్ప సొసైటీలో రిజిస్ట్రేషన్లు ఉండవని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ సొసైటీలో 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని వివరించారు.గురువారం హైదరాబాద్‌లో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. అయ్యప్ప సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సొసైటీలోనే నారాయణ, చైతన్య విద్యా సంస్థలు ఉన్నాయని గుర్తు చేశారు. సర్వే నెంబర్ 11/18 నుంచి 11/44 వరకు అక్రమ నిర్మాణాలు జరిగాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు దగ్గరుండి పర్మిషన్లు ఇప్పించి డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు.హైదరాబాద్ భూములు, టీడీఆర్ అక్రమ దందాలు తప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమి కనిపించటం లేదని వ్యంగ్యంగా అన్నారు. ఈ దందా ఆపించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్పష్టం చేశారు. గురుకుల ట్రస్ట్ భూములపై అనేక ఉద్యమాలు చేశామని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ వచ్చి.. రాజకీయాలు తప్ప ఏం మాట్లాడలేదని అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా చేస్తే.. అమిత్ షా హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారని వివరించారు. బీఆర్ఎస్ పార్టీపై మాట్లాడటం పని కొచ్చే అంశం కాదని టీఆర్ఎస్ చీఫ్ కవిత అభిప్రాయపడ్డారు.

ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలపై కేంద్రం హామీ..

దిగుమతి సుంకాలపై తెలంగాణ ఆందోళనలను పరిగణనలోకి

ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సుంకాల సమీక్ష చేస్తాం

దిగుమతి సుంకాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం

రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడేది లేదు

తుమ్మలకు ప్రల్హాద్ జోషి లేఖ



హైదరాబాద్,

మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కేంద్ర మంత్రి ప్రల్హాద్ జోషి లేఖ రాశారు. ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలపై తెలంగాణ ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్రమంత్రి తెలిపారు. క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని గతంలో మంత్రి తుమ్మల కోరిన విషయం తెలిసిందే. గతంలో 44 శాతంగా ఉన్న దిగుమతి సుంకం ప్రస్తుతం 11 శాతానికి తగ్గింది. దిగుమతి సుంకం తగ్గింపుతో దేశీయ ఆయిల్ పామ్ రైతులకు నష్టం జరిగే ప్రమాదం ఉందని, చౌక దిగుమతులతో దేశీయ రైతులకు గిట్టుబాటు ధర దక్కదని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులకు ఇప్పటికే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తులు చేశారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి ప్రల్హాద్ జోషి.. మంత్రి తుమ్మలకు లేఖ రాశారు. దేశీయ వంటనూనె అవసరాల్లో 56 శాతం దిగుమతులపైనే భారత్ ఆధారపడుతోందని తెలిపారు. రైతులు, పరిశ్రమలు, వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సుంకాల సమీక్ష చేస్తామన్నారు. దిగుమతి సుంకాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడేది లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

గాంధీభవన్‌లో సమావేశానికి దామోదర డుమ్మా.. వెనుదిరిగిన మహేశ్ గౌడ్

హైదరాబాబాద్,

మంత్రి దామోదర రాజనర్సింహా, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మధ్య జరిగిన వివాదాన్ని పరిష్కరించేందుకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సిద్ధమయ్యారు. వీరిరువురినీ ఈరోజు గాంధీభవన్‌కు రావాల్సిందిగా పిలిచారు. అయితే తాను రావడం లేదంటూ మంత్రి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఢిల్లీ పంచాయితీపై చర్చించేందుకు గాంధీ భవన్‌కు రావాల్సిందిగా మంత్రి, ఎమ్మెల్యేను పీసీసీ చీఫ్ ఆదేశించారు. ఉదయం మంత్రితో, మధ్యాహ్నం ఎమ్మెల్యేతో మాట్లాడాలని నిర్ణయించారు. అసలు ఏం జరిగింది.. పరిష్కార మార్గం ఏంటి అనే దానిపై ఇద్దరితో విడివిడిగా మాట్లాడాలని భావించారు.మొదట పీసీసీతో భేటీకి దామోదర ఓకే చెప్పారు. దీంతో మంత్రితో సమావేశమయ్యేందుకు మహేశ్‌కుమార్ గాంధీభవన్‌కు వచ్చారు. పీసీసీ చీఫ్ వచ్చిన తర్వాత తాను రావడం లేదంటూ మంత్రి సమాచారం ఇచ్చారు. దీంతో దామోదర్ రాజనరసింహ రాకపోవటంతో గాంధీభవన్ నుంచి మహేశ్ కుమార్ గౌడ్ వెళ్లిపోయారు. ఎమ్మెల్యేను కూడా కలవకుండానే టీపీసీసీ అధ్యక్షుడు వెనుదిరిగారు.

అక్రమంగా అండాల సేకరణ కేసు.. 22 ఫెర్టిలిటీ సెంటర్లపై పోలీసుల ఆరా

హైదరాబాద్,

హైదరాబాద్‌లో మహిళల నుంచి అక్రమంగా అండాలు సేకరించిన కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని మల్కాజ్‌గిరి సీపీ సుమతి స్పష్టం చేశారు. నిందితుల దగ్గర హార్మోన్ల ఇంజక్షన్స్ గుర్తించామని, కానీ మహిళలకు వాటిని ఇచ్చారా లేదా అనేది ఇంకా తెలియదని తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. ఈ కేసు గురించి కీలక విషయాలను మీడియాకు సీపీ సుమతీ ఈరోజు (గురువారం) వెల్లడించారు.అండాల డొనేషన్ కోసం ఏఆర్టీ సెంటర్ ద్వారానే ఫెర్టిలిటి సెంటర్‌కు సమాచారం వస్తుందని సీపీ సుమతీ చెప్పుకొచ్చారు. ఏఆర్‌టీ నుంచి అన్నిరకాల డాక్యుమెంట్‌లు సేకరించిన తర్వాత మిగతా ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఈ వ్యవహారంలో మూడు ఆస్పత్రుల పాత్ర ఉన్నట్లు గుర్తించామని అన్నారు. మూడు ఫెర్టిలిటి సెంటర్‌లపై సోదాలు చేశామని చెప్పారు. 22 ఫెర్టిలిటీ సెంటర్‌లతో ఏఆర్‌టీ సెంటర్‌లకు లింకులు ఉన్నాయని.. వీటి గురించి ఆరా తీస్తున్నామని తెలిపారు. మహిళలకు పెళ్లి కాకపోయినా జరిగినట్లుగా, భర్త లేకున్నా ఉన్నట్లుగా చెప్పి అండాలను సేకరించారని సీపీ సుమతీ పేర్కొన్నారు.

సింగరేణి కార్మికులకు కేంద్రం గుడ్‌న్యూస్.. రూ.1.10 లక్షల దీపావళి బోనస్

ఢిల్లీ,

దీపావళి పండుగ సందర్భంగా సింగరేణి కార్మికులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఇవాళ (గురువారం) ఒక్కో సింగరేణి కార్మికుడికి రూ.1,10,250 పీఎల్ఆర్(ఖూ=) బోనస్ చెల్లించనుంది. కోల్ ఇండియా సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో బోనస్ చెల్లింపుపై నిర్ణయం తీసుకున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సంస్థల పనితీరును పరిగణనలోకి తీసుకుని పీఎల్ఆర్ బోనస్‌ను ఖరారు చేశారు. ఇప్పటికే దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు లాభాల వాటా కింద సగటున ఒక్కొక్కరికి రూ.1,53,912 చెల్లింపులు జరిపిన విషయం తెలిసిందే. తాజాగా ఖూ= బోనస్‌తో కార్మికులకు పండుగ వేళ మరింత ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ఇంధన భద్రతకు సింగరేణి కార్మికులు వెన్నెముకగా నిలుస్తున్నారన్నారు. బొగ్గు రంగ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. కార్మికులకు మెరుగైన పని పరిస్థితులు, భద్రత, ఆర్థిక భరోసా కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సింగరేణి అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి కేంద్రం సహకారం కొనసాగుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు మీడియాకు ప్రకటన విడుదల చేశారు.

కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకంగా మారిన ఎమ్మెల్సీ పోరు

హైదరాబాద్,

తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కసరత్తును ముమ్మరం చేసింది. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఇప్పుడు ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి సమన్వయంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా 77 మంది సమన్వయకర్తలను నియమించింది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు బాధ్యతలను అప్పగించారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం.. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేసింది.

హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానం నుంచి సామ రామ్మోహన్ రెడ్డి, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానం నుంచి రామరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ బరిలోకి దింపుతోంది.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అర్హులైన పట్టభద్రుల పేర్ల నమోదుపై ప్రధానంగా దృష్టి సారించింది. పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని నాయకత్వం సూచించింది.రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఎన్నికల సన్నద్ధతను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 43 మందిని, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గానికి 34 మందిని సమన్వయకర్తలుగా నియమించింది. ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారికి బాధ్యతలు అప్పగించగా, ఇతర ప్రాంతాల్లో ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలకు బాధ్యతలు కేటాయించారు.కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డికి అప్పగించడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. నియోజకవర్గాల వారీగా నేతలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పీసీసీ నాయకత్వం స్పష్టం చేసింది.మరోవైపు, ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు.రెండు స్థానాల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం, పీసీసీ అధ్యక్షుడు నేతలకు సూచించినట్లు సమాచారం. ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ఈ ఎన్నికల్లో ఓటర్ల జాబితా కీలకంగా మారనుంది. తెలంగాణలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే పాత జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా కొత్త జాబితాలో చోటు కోసం మళ్లీ దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. 2026 నవంబర్ 6 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా, డిసెంబర్ 30న తుది జాబితా ప్రకటించనున్నారు. ప్రస్తుత సభ్యుల పదవీకాలం 2027 మార్చిలో ముగియనున్న నేపథ్యంలో, వచ్చే ఏడాది మార్చిలో ద్వైవార్షిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అయితే, పోలింగ్ తేదీలను ఎన్నికల సంఘం విడిగా ప్రకటించాల్సి ఉంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు రాజకీయంగా కీలకంగా మారాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి సమన్వయకర్తల నియామకం వరకు వేగంగా అడుగులు వేస్తున్న పార్టీ.. ఇప్పుడు పట్టభద్రుల మద్దతును కూడగట్టడంపై దృష్టి సారించింది. ఓటర్ల నమోదు ప్రక్రియను ఎంత సమర్థంగా నిర్వహిస్తారు? క్షేత్రస్థాయిలో నేతలంతా ఎంత సమన్వయంతో పనిచేస్తారు? అన్న అంశాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

దేవరయాంజల్ భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి...

1220 ప్లాట్లకు సంబంధించిన నకిలీ పట్టాల తయారీ, విక్రయాలపై చర్యలు తీసుకోవాలని మంత్రులకు వినతి

మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఈరోజు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో దేవర యంజల్





గ్రామంలోని సర్వే నంబర్లు 682, 684, 685 పరిధిలోని ఫేజ్-1, ఫేజ్-2కు చెందిన 1,220 ప్లాట్లకు సంబంధించిన నకిలీ పట్టాల తయారీ, విక్రయాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి కోరారు.

ఈ మేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు వినతిపత్రం అందజేశారు. నకిలీ పట్టాల తయారీ, విక్రయాల వెనుక, పంచాయితీ లేఔట్ లో పార్క్ ల కబ్జా లు చేసిన వారిని గుర్తించి, పూర్తిస్థాయి విచారణ చేపట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు.

ఈ మేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. నకిలీ పట్టాల తయారీ, విక్రయాల వెనుక ఉన్న బాధ్యులను గుర్తించి, పూర్తిస్థాయి విచారణ చేపట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు.మంత్రి గారు వెంటనే కలెక్టర్ గారిని ఎంక్వయిరీ చేయమని ఆదేశించారు

శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానించారు





దేవరకద్ర నియోజకవర్గం:

ఈ సందర్భంగా నేడు హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి జీఎంర్ గారు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారు, కాంగ్రెస్ నాయకులు కొత్త అరవింద్ కుమార్ రెడ్డి గారు, దేవస్థానం పాలకమండలి చైర్మన్, ఈవో, అర్చకుల బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా స్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రతినిధులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఒక నాయకుడి పనితనం మాటల్లో కాదు ప్రజల జీవితాల్లో వచ్చే మార్పులో కనిపిస్తుంది

ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు 560 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి ఏర్పాట్లు జరగడం మిర్యాలగూడ ప్రజలకు సంతోషకరమైన విషయం



ఎంతోమంది నాయకులు వచ్చినారు పోయినారు గతంలో కానీ అనునిత్యం ప్రతి క్షణం ప్రజల మధ్యన ఉంటూ పేద ప్రజల ముఖంలో చిరునవ్వే లక్ష్యంగా ప్రతి కుటుంబానికి సొంతింటి భరోసా కల్పిస్తున్న ప్రజా నాయకులు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

ఈ కాలనీకి ఇందిరమ్మ ఇళ్లు మహాత్మా జ్యోతిరావు పూలే కాలనీగా నామకరణం చేయడం మరో విశేషం

ప్రతి అడుగు పేద ప్రజల కోసం

ప్రజా ఆశయాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న

లిబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన అందరి అన్నా మన లక్ష్మన్న బి ఏల్ ఆర్

560 కుటుంబాల గడపల్లో కొత్త సంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

జై బి ఏల్ ఆర్ జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్

తిరుమల లడ్డూ కేసు: విచారణ బదిలీకి సుప్రీం 'నో'

సంచలనం సృష్టించిన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక నిర్ణయం వెలువరించింది. ఈ కేసుకు సంబంధించిన ట్రయల్ విచారణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెలుపలకు బదిలీ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు స్పష్టంగా తోసిపుచ్చింది. ఈ నెయ్యి కల్తీ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మహారాష్ట్రకు చెందిన మాల్‌గంగా మిల్క్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మచింద్ర శాంతారామ్ లంకే దాఖలు చేసిన ఈ బదిలీ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం దాన్ని డిస్మిస్ చేస్తూ తీర్పునిచ్చింది.జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై లోతైన విచారణ జరిపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ కేసు చుట్టూ తీవ్రమైన రాజకీయ వాతావరణం నెలకొందని, రాజకీయ నాయకులు నిరంతరం ప్రకటనలు చేయడం వల్ల అక్కడ స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన విచారణ జరగడం సాధ్యం కాదని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ఈ వాదనలతో సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రంగా విభేదించింది. కేవలం రాజకీయ ప్రకటనల సాకుతో న్యాయ ప్రక్రియ స్థానాన్ని మార్చలేమని స్పష్టం చేసింది.ఈ కేసు దర్యాప్తు పారదర్శకంగా జరిగేలా ఇప్పటికే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశామన్న విషయాన్ని ధర్మాసనం ఈ సందర్భంగా గుర్తుచేసింది. అంతేకాకుండా, ఈ సున్నితమైన అంశంపై రాజకీయ నాయకులు ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి అత్యధిక శాతం సాక్షులు, కీలకమైన సాక్ష్యాధారాలు అన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉన్నందున, విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయడం ఏమాత్రం సముచితం కాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. సాక్ష్యాధారాల లభ్యత దృష్ట్యా ఏపీలోనే విచారణ కొనసాగడం సరైనదని, ట్రయల్ బదిలీ వ్యవహారంలో తాము జోక్యం చేసుకోబోమని తేల్చిచెబుతూ త్రిసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.

అక్రమ ఫైనాన్స్ మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం: సిపి సుమతి

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అమాయకులను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు, నకిలీ రుణాల పేరుతో నిలువు దోపిడీకి పాల్పడుతున్న భారీ అక్రమ ఫైనాన్స్, లోన్ ఫ్రాడ్ ముఠాపై రాచకొండ (మల్కాజిగిరి) పోలీసులు ఉక్కుపాదం మోపారు.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి పర్యవేక్షణలో, ఎల్బీనగర్ జోన్ డీసీపీ బి. అనురాధ, ఎస్ఓటీ డీసీపీ కె. మనోహర్ మార్గదర్శకత్వంలో ఎల్బీనగర్ ఎస్ఓటీ బృందం, ఎల్బీనగర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ ముఠాకు చెందిన మరో నలుగురు నిందితులను తాజాగా అదుపులోకి తీసుకోవడంతో, ఎల్బీనగర్, నేరేడ్‌మెట్, కీసర పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఈ కేసుల్లో మొత్తం అరెస్టుల సంఖ్య ఏడుకు చేరింది.అవసరాల్లో ఉన్నవారికి అప్పులిస్తామని నమ్మించి, వారి వద్ద నుంచి బ్లాంక్ చెక్కులు, ప్రామిసరీ నోట్లు రాయించుకుని ఆపై తీవ్రస్థాయిలో బెదిరింపులకు పాల్పడటమే ఈ ముఠా ప్రధాన పనిగా పోలీసులు గుర్తించారు. బాధితులను భయభ్రాంతులకు గురిచేసి అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ఈ నెట్‌వర్క్ స్థావరాలపై దాడులు నిర్వహించిన అధికారులు.. నిందితుల వద్ద నుంచి వాహనాలు, మొబైల్ ఫోన్లు, పలు ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ప్రాపర్టీ డాక్యుమెంట్లతో పాటు నగదును భారీగా సీజ్ చేశారు.అక్రమ ఫైనాన్సింగ్, రుణాల పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో సైతం ఎట్టి పరిస్థితుల్లోనూ బ్లాంక్ చెక్కులు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు చేసి ఇవ్వొద్దని సూచించారు. ఎవరైనా ఫైనాన్సర్ల పేరుతో వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, ఆర్థిక దోపిడీలను సహించే ప్రసక్తే లేదని అధికారులు స్పష్టం చేశారు.

గనుల రంగంలో సంస్కరణలే లక్ష్యం:గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్

గనులు, బొగ్గు రంగాల్లో సమూల సంస్కరణలు తీసుకురావడమే లక్ష్యంగా గోవా వేదికగా 4వ గనుల మంత్రుల సదస్సు మొదటి రోజు ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, కీలక భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన ఈ సదస్సులో గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మెరుగైన సహకారం ద్వారా భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం, మైనింగ్ రంగంలో అవలంబిస్తున్న అత్యుత్తమ విధానాలను పరస్పరం పంచుకోవడంపై ప్రతినిధులు ప్రధానంగా దృష్టి సారించి నిర్మాణాత్మక చర్చలు జరిపారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని 'సహకార సమాఖ్యవాదం' (కో-ఆపరేటివ్ ఫెడరలిజం) దార్శనికతకు అనుగుణంగా ఈ సదస్సులో చర్చలు సాగాయి. రాష్ట్రాలను ఆర్థికంగా బలోపేతం చేసే, జాతీయ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసే బలమైన, పారదర్శకమైన, ప్రగతిశీలమైన మైనింగ్ వ్యవస్థను ప్రోత్సహించడం ద్వారా 'వికసిత్ భారత్' సాకారానికి ఈ సదస్సు దిశానిర్దేశం చేస్తోంది. పర్యావరణ హితమైన, సుస్థిరమైన మైనింగ్ విధానాలను అవలంబిస్తూనే దేశ ప్రగతికి బాటలు వేసే వ్యూహాలపై ఈ వేదికగా విస్తృత స్థాయి మేధోమథనం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ మాట్లాడుతూ.. దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో, ఆర్థిక పురోగతిలో గనులు, బొగ్గు రంగాల పాత్ర అత్యంత కీలకమైనదని ఉద్ఘాటించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మైనింగ్ రంగంలో ఆధునిక సాంకేతికతను జోడించి, జవాబుదారీతనాన్ని, పారదర్శకతను పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూనే, స్థానిక ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలగకుండా సుస్థిరమైన మైనింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అన్ని రాష్ట్రాలు తమ సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ జాతీయ వృద్ధిలో చురుకైన భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ రెండు రోజుల సదస్సు ద్వారా మైనింగ్ రంగ ముఖచిత్రాన్ని మార్చే ఆచరణాత్మకమైన, దేశానికి ఉపయోగపడే నిర్ణయాలు వెలువడుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

బాధితులకు భరోసా 'సాథి': జాతీయ మహిళా కమిషన్ సరికొత్త చొరవ

లైంగిక వేధింపులు, దాడులకు గురైన మహిళలు, వారి కుటుంబాలకు మానసిక, భావోద్వేగపరమైన అండదండలు అందించే ఉన్నత లక్ష్యంతో జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) 'సాథి' అనే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రాహట్కర్ ఈ వినూత్న కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తీవ్రమైన మానసిక క్షోభలో ఉన్న బాధితులు, వారి కుటుంబ సభ్యులు తమ ఆవేదనను స్వేచ్ఛగా, సురక్షితంగా పంచుకోవడంతో పాటు ఆ కష్టకాలం నుంచి త్వరగా కోలుకునేందుకు ఒక సున్నితమైన వేదికను కల్పించడమే ఈ చొరవ ప్రధాన ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు.ఈ 'సాథి' సహాయక బృందం ఏర్పాటు కార్యక్రమంలో పూణేకు చెందిన శుభమ్ కులకర్ణి, ఆయన సతీమణి రుతుజ దంపతులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. తమ మూడేళ్ల చిన్నారిపై జరిగిన అమానుష ఘటన అనంతరం, ఆ బిడ్డ జ్ఞాపకార్థం వారు ఒక ఫౌండేషన్‌ను స్థాపించారు. దీని ద్వారా లైంగిక నేరాల బారిన పడిన బాధితులకు, వారి కుటుంబాలకు వారు విశేషంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. సమాజంలో ఇలాంటి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలన్న వారి సంకల్పం ఈ కార్యక్రమానికి మరింత స్ఫూర్తినిచ్చింది.లైంగిక దాడుల బాధితులకు కేవలం చట్టపరమైన, న్యాయపరమైన సహాయం అందిస్తే సరిపోదని, వారికి దీర్ఘకాలిక మానసిక, భావోద్వేగపరమైన భరోసాను కల్పించడం అత్యంత ఆవశ్యకమని 'సాథి' వేదిక నొక్కిచెప్పింది. బాధితుల ఆవేదనను అపారమైన సానుభూతితో వినడంతో పాటు, సమాజంలో వారి పట్ల గౌరవప్రదమైన,సానుకూలమైన దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా అధికారులు ప్రముఖంగా ప్రస్తావించారు. సమాజం అండగా ఉందన్న నమ్మకాన్ని బాధితుల్లో కలిగించేందుకు ఈ చొరవ ఎంతగానో దోహదపడనుందని కమిషన్ ఆశాభావం వ్యక్తం చేసింది.

భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధి పనులు ప్రజల స్పందన 2026 అక్టోబర్-2026నవంబర్ వరకు

ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుగారి కాంగ్రెస్ హయాంలో ఈ పనులు జరుగుతున్నాయి

జరుగు చున్న పెద్ద పనులు

భూపాలపల్లి టౌన్ కి రూ.73 కోట్లు

అంబేద్కర్ సెంటర్ నుండి ఓసెట్ యు వరకు 200 అడుగుల రోడ్డ కృష్ణకాలనీ సింగరేణి గ్రౌండ్ వరకు 80 అడుగుల రోడ్డు జంక్షన్ల అభివృద్ధి, రోడ్డు వెడల్పు మున్సిపాలిటీ కి రూ.13.50 కోట్లు +.ా. ్.58 16 జనవరి 2026

ఆర్ టీ సి బస్ డిపో పక్కన సీసీ డ్రెయిన్, శివా నగర్ నుండి మహబూబ్ పల్లి వరకు సీసీ రోడ్డు, జంగేడు లో కమ్యూనిటీ హాల్ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, తుమ్మల చెరువు కట్ట అభివృద్ధి, 2డీఎఇ ఇళ్లకు ప్రహరీ గోడలు

విద్య వైద్యం

మెడికల్ కాలేజీకి రూ.130 కోట్లు బాలికల హాస్టల్ ప్రారంభం అయింది,

బాలుర హాస్టల్ 15 రోజుల్లో ఇస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు అక్టోబర్ 31, 2026

ఏరియా ఆసుపత్రిలో క్యాత్ ల్యాబ్, కార్డియాక్ యూనిట్, స్పెషలిస్ట్ డాక్టర్లు జూనియర్ కాలేజీకి రూ.3 కోట్లు క్లాస్ రూంలు, 2 బస్సులు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్

సింగరేణికార్మికులకు

ఆదాయపు పన్ను భారాన్ని సింగరేణి భరించడం,

తొలగించిన 300 మంది కార్మికులను తిరిగి తీసుకోవడం 250 గజాల ఇంటి స్థలాలు దసరా బోనస్ రూ.1,754 కోట్లు ఒక్కొక్కరికి సుమారు రూ.1.53 లక్షల కొత్త ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులతో

ఉపాధి వ్యవసాయానికి:

గత 2.5 ఏళ్లలో 12 కొత్త 33/11 ఖఎ సబ్ స్టేషన్లు చిట్యాల మండలం వడితల గ్రామంలో రూ.2.2 కోట్లతో కొత్త సబ్ స్టేషన్ ప్రారంభం అక్టోబర్ 31డి బి ఎమ్ 38 ద్వారా గోదావరి నీళ్ళు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్

గోదావరి పుష్కరాలు 2027 కి కాళేశ్వరంలో ఘాట్లు, రోడ్లు రూ.6.15 కోట్ల టెండర్లు పిలిచారు సి డి

ప్రజల స్పందన ఎలా ఉంది?


పాజిటివ్ స్పందన


సింగరేణి కార్మికులు బోనస్, ఇంటి స్థలాల హామీ పట్ల సంతోషంగా ఉన్నారుమెడికల్ కాలేజీ వల్ల జిల్లా గుర్తింపు పెరిగింది అని దీ్నా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కూడా కెసిఆర్ కృషిని మర్చిపోలేం అని అన్నాడు

మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య రోడ్డు పనులకు సహకరించాలని ప్రజలను కోరారు

నెగెటివ్ డిమాండ్లు ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి, డబుల్ బెడ్ రూం ఇళ్ళు, దళిత బంధు సరిగా అమలు కాలేదని గత ఎన్నికల ముందు ప్రజలు చెప్పారు ఇప్పుడు కూడా

కొత్త ఆర్ డి ఓ ఆఫీసు స్థలం ఇంకా వెతుకుతున్నారు కలెక్టర్ రాహుల్ శర్మ నవంబర్ 1 న ఆకస్మిక తనిఖీ చేసి త్వరగా స్థలం గుర్తించాలని ఆదేశించారుమొత్తంగా సింగరేణి, విద్య, విద్యుత్, టౌన్ రోడ్లపై ఫోకస్ ఉంది. పనులు మొదలయ్యాయి కానీ పూర్తి కావడానికి 6-12 నెలలు పడుతుంది. ప్రజలు పనులు జరుగుతున్నాయి, త్వరగా పూర్తి చేయండి" అని అధికారులను ఆదేశించారు జై కాంగ్రెస్ జై సంవిధాన్ జై జై కాంగ్రెస్ దళిత రత్న దబ్బేట రమేష్ టిపిసిసి కార్యదర్శి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్. ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ ఫోరం అధ్యక్షులు





RNI.No. TELTEL/2010/32434
ఆవేదనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

అమ్మకానికి సర్కారు బ్యాంకు



మావి మాటలు కావు చేతలు అంటున్న బిజెపి ప్రభుత్వం మరో ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటుకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేసింది. 1964లో పారిశ్రామిక అభివృద్ధి రుణాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పరచిన ప్రభుత్వ రంగ బ్యాంకు ఐడిబిఐ ని కెనడాకు చెందిన ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్స్‌కి కేంద్రం అప్పగిస్తోంది. అక్టోబర్ 14న కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ దీనికి ఆమోద ముద్రవేసింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ బ్యాంకుపై అధికారం చేతులు మారిపోతుంది. బ్యాంకుల విస్తరణ కారణంగా ఐడిబిఐ 2015లో పబ్లిక్ సెక్టర్ బ్యాంకుగా మారిపోయింది. ప్రస్తుతం అది మిగతా వాణిజ్య బ్యాంకుల మాదిరిగానే శాఖల ఏర్పాటుతోపాటు సేవలు అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న 2100 శాఖలు ఉన్న ఈ బ్యాంకులో 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. 2015 16 లో ఈ బ్యాంకును మూల ధన కొరత, నిరర్థక ఆస్తుల పెరుగుదల లాంటి చిక్కులను ఎదుర్కొని రూ. 3వేల కోట్ల నష్టాలను మూట కట్టుకుంది. ఈ విపత్తు నుండి బ్యాంకును బయటపడేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసినీ వాడుకుంది. రూ. 22వేల కోట్లు వెచ్చించి ఎల్ఐసి ఈ బ్యాంకులో సుమారు సగం వాటాను సొంతం చేసుకుంది. అలా బలపడిన ఐడిబిఐ ఇప్పటికీ లాభాల బాటలోనే నడుస్తోంది. ఆనాటి వాటా అమ్మకంవల్ల ఈ బ్యాంకుపై హక్కులు 45.48% కేంద్ర ప్రభుత్వానికి, 49.24% ఎల్ఐసికి చెందుతాయి. ఇందులోంచి ఇప్పుడు కేంద్రం 30.48%, ఎల్ఐసి 30.24% వాటాను ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్‌కి అమ్మేస్తున్నాయి. వాటి మొత్తం విలువ రూ. 53 వేల కోట్లు. జులైలో జరిగిన వేలం పాటలో ఆ ఒక్క సంస్థే పాల్గొనడంతో ఈ ఒప్పందం కుదిరింది. ఇందువల్ల రూ. 81 ఉన్న బ్యాంకు షేర్ విలువను రూ. 76కు తగ్గించవలసి వచ్చింది. ఎల్ఐసికి మిగలబోయే 19% వాటాను కూడా త్వరలోనే బహిరంగ మార్కెట్ ద్వారా అమ్మేసేందుకు ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్ సంస్థ యజమాని వివియన్ ప్రేమ్ వత్స. అతను ప్రవాస భారతీయుడు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, ఐఐటి మద్రాస్‌లో చదివాడు. కెనడా వెళ్లి ఒక దివాళా తీసిన బీమా కంపెనీని కొని ఫెయిర్ ఫ్యాక్స్ హోల్డింగ్‌గా పేరు మార్చి లాభాలు గడిస్తూ ప్రముఖ వ్యాపారవేత్తగా ఎదిగారు. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఇప్పుడు ఐడిబిఐని కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన 2016 లో రూ. 1180 కోట్లతో కేరళంలోని సిఎస్‌బి బ్యాంకులో 51% వాటా సొంతం చేసుకున్నారు. 2020 లో భారత కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించడం విశేషం. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం ఒక విదేశీయుడు దేశంలోని రెండు బ్యాంకులను హస్తగతం చేసుకోరాదు. ఈ లెక్కన ఫెయిర్ ఫ్యాక్స్ సంస్థ ఒక బ్యాంకు నుంచి వైదొలగాలి లేదా రెండు బ్యాంకులను కలిపేసి ఒక్క బ్యాంకుగా మార్చాలి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల వాటాలను బహిరంగంగా అమ్మేస్తూ, వాటిలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచుతూ దేశ బ్యాంకింగ్ రంగాన్ని బలహీనపరుస్తోంది. బ్యాంకులను జాతీయం చేసిన లక్ష్యాలకు అవి దూరమవుతున్నాయి. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలు, ఆందోళనలు చేపట్టినా వాటి ప్రభావం ప్రభుత్వ చర్యలపై పెద్దగా ఉండడం లేదు. ఐడిబిఐని బాహాటంగా అమ్మేయడమే దీనికి తార్కాణం. దేశంలోని రెండు బ్యాంకులను ఒకే విదేశీ సంస్థ కొనుగోలు చేయడం వల్ల ఆ రెండు బ్యాంకుల ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఒక బ్యాంకులోంచి వాటా వెనక్కి తీసుకొనే బదులు రెండింటిని కలిపి వేయడానికే యాజమాన్యం మొగ్గు చూపుతుంది. ప్రైవేటు చేతుల్లోకి వెళ్లి తమ అస్తిత్వాన్ని కోల్పోవడానికి ఐడిబిఐ ఉద్యోగులు సిద్ధంగా లేరు. ఇప్పటికే ఫెయిర్ ఫాక్స్ సొంతమైన సిఎస్‌బి ప్రైవేటు బ్యాంకు, ఐడిబిఐ ప్రభుత్వ రంగ బ్యాంకు. ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటు చేతుల్లోని వెళితే దాని ప్రభావం ఉద్యోగుల పని భారం, వేతనాలపై అధికంగా పడుతుంది. ఇక నుంచి ఐడిబిఐ ఉద్యోగుల వేతన సవరణ మిగతా జాతీయ బ్యాంకుల ఉద్యోగుల మాదిరిగా ఉండదు. జరగబోయే ఉద్యోగ నియామకాల్లో, ప్రమోషన్లలో రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు ఉండవు. ఉద్యోగ భద్రత విషయంలో ఐడిబిఐ సిబ్బంది ఎంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ వారు ఇప్పటికే ఉద్యమం బాటపట్టారు. ఈ నెల 2, 3 తేదీల్లో బ్యాంకులు మూసేసి సమ్మెలో పాల్గొన్నారు. దీపావళి తర్వాత పూర్తి స్థాయి కార్యాచరణ ఉంటుందని వారి నేతలు అంటున్నారు. ప్రభుత్వం తగిన హామీలు ఇవ్వకుంటే తమ ప్రతిఘటనను తీవ్రతరం చేస్తామని, దేశంలోని అన్ని బ్యాంకు ఉద్యోగ సంఘాలను సంప్రదించి, వారి ఐక్యతతో దేశవ్యాప్త నిరసనలు చేపడతామని అంటున్నారు. సాంకేతికత పైచేయి వల్ల ఉద్యోగ శక్తి బలహీనపడి ప్రభుత్వాలకు ఎదురు లేకుండాపోయింది. బ్యాంకుల కంప్యూటరీకరణ ఉద్యోగుల ప్రమేయాన్ని తగ్గించింది. ఏ ప్రభుత్వ రంగ సంస్థనైనా కేంద్రంలో ఉన్న బిజెపి కూటమి తన ఇష్టారాజ్యంగా అంగట్లో పెడుతోంది. ఇది కేవలం ఐడిబిఐ సమస్యే అనుకోరాదు. పాలన ఇలాగే ఉంటే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఎదురుకావచ్చు.

ఫార్మా రాజధానిగా హైదరాబాద్

బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎమ్‌డి

హైదరాబాద్ :

భారత ఫార్మా రంగ రాజధానిగా హైదరాబాద్ నిలిచిందని ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఇండియా ఎమ్‌డి వికాశ్ అగర్వాల్ అన్నారు. హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల పరిధి పెరుగుతున్న నేపథ్యంలో బిసిజి తన సేవలను పలు నగరాలకు విస్తరిస్తోందని, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తర్వాత ఇప్పుడు హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఫార్మా ఉత్పత్తులలో మూడింటిలో ఒక వంతు, ఎగుమతులలో ఐదింటిలో ఒక్క వాటా కలిగి ఉందన్నారు. తెలంగాణ జిఎస్‌డిపిలో తయారీ రంగం 19.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. ఇది జాతీయ సగటు 17.7 శాతం కంటే ఎక్కువన్నారు.

నెలఖారు కల్లా దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

సిఎండి రాబర్ట్ జె రవి వెల్లడి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ విస్తరణలో దూకుడుగా వ్యవహరిస్తోంది. వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ అందించడానికి వేగంగా చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుత సెప్టెంబర్ నెలాఖరు కల్లా దేశ వ్యాప్తంగా 4జిని పూర్తిగా అమలు చేసి, తమ వినియోగదారులందరికీ అప్‌గ్రేడ్ చేసిన నెట్‌వర్క్‌ను అందజేయనున్నామని బిఎస్ఎన్ఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ రాబర్ట్ జె రవి తెలిపారు. "సెప్టెంబర్ 27న దేశవ్యాప్తంగా 4జి స్వదేశీ సాంకేతికతను ప్రారంభిస్తున్నాము" అని రవి భారత్ డిజిటల్ ఇన్‌ఫ్రా సమ్మిట్ 2025లో వెల్లడించారు. ఆగస్టు 15న ఢిల్లీలో 4జి సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సేవల కోసం ఇప్పటివరకు ఒక లక్ష మొబైల్ టవర్లను ఏర్పాటు, అప్‌గ్రేడ్ చేసింది. తన నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మరింత పెంచి 5జి సేవలను అందించడానికి రూ.47,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. బిఎస్ఎన్ఎల్ 2024 జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.280 కోట్లు, అక్టోబర్ డిసెంబర్ త్రమైఆసికంలో రూ.280 కోట్ల నికర లాభాలను సాధించింది.

పని ఎక్కువ.. పైసలు తక్కువ

పండుగ రోజుల్లో గిగ్ వర్కర్లపై భారం పని గంటల పెంపు

న్యూఢిల్లీ :

ఇ-కామర్స్, డెలివరీ వేదికల్లో పని చేసే గిగ్ వర్కర్ల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయి. దసరా, దీపావళి పండగల సందర్భంగా ఆన్‌లైన్ విక్రయాలు, సరఫరాలు చాలా పెరిగాయి. ఒకప్పుడు పండుగ రోజుల్లో డెలివరీ వర్కర్లకు తక్కువ గంటల పని, స్థిరమైన ఆదాయాన్ని అందించే అవకాశంగా ఉండేవి. కానీ ఇప్పుడు అవి అత్యంత బిజీగా, ఒత్తిడితో కూడిన పరిస్థితులుగా మారాయి. మూడు సంవత్సరాల క్రితం, డెలివరీ వర్కర్లు ఒక రోజులో సుమారు 20 ఆర్డర్లతో రూ.600-800 సంపాదించగలిగేవారు. ఈ ఏడాది చాలామంది 14-15 గంటలు పనిచేసి, దాదాపు రెట్టింపు ఆర్డర్లను పూర్తి చేసినప్పటికీ, దాదాపు అదే మొత్తాన్ని మాత్రమే సంపాదిస్తున్నారు.దేశంలో 2020-21 నాటికి 77 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని నీతి అయోగ్ వెల్లడించింది. ఇది గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 నాటికి 1.2 కోట్లకు చేరారని అంచనా. 2029-30 నాటికి 2.35 కోట్లకు చేరొచ్చని తెలిపింది.

ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు
ఆర్థిక భద్రత లేకపోవడం ప్రధాన ఆందోళనగా ఉంది.
ప్రావిడెంట్ ఫండ్ వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలు లేకపోవడం.
శాశ్వత ఉద్యోగ అవకాశాలు తక్కువ.
రిఫెరల్ బోనసలు, అధిక గంటల వేతనాల్లో అసమానతలు.
పరిమితంగా సెలవులు.
ప్రస్తుత పండుగ సీజన్‌లో వివిధ ప్లాట్‌ఫారమ్‌లు 2.50 లక్షల మంది కంటే ఎక్కువ సీజనల్ వర్కర్లను నియమించుకున్నాయని అంచనా. ఈ సంఖ్య గత సంవత్సరం కంటే 20-25 శాతం ఎక్కువ. కంపెనీలు ఈ పెరుగుదలను సంబరంగా జరుపుకుంటున్నప్పటికీ, వర్కర్లు మాత్రం ఆర్డర్‌కు తగ్గిన చెల్లింపులు లేకపోవడంతో పాటుగా పెరిగిన పని భారాన్ని సతమతవుతోన్నారు. ఉద్యోగ నియామకాలకు కంపెనీలకు సాయం చేసే స్టాఫింగ్ సంస్థల డేటా ప్రకారం.. పండుగ వారాల్లో గిగ్ వర్కర్లు సాధారణ రోజులతో పోలిస్తే 60-80 శాతం ఎక్కువ ఆర్డర్లను డెలివరీ చేస్తారు. మరోవైపు గత సంవత్సరంతో పోలిస్తే ఆర్డర్‌కు చెల్లించే మొత్తం 25 శాతం వరకు తగ్గిందని ఆ రంగంలో పని చేసే వారు గగ్గోలు పెడుతున్నారు. బయట ఉపాది లేక ఈ రంగంపైన ఆధారపడే గిగ్‌వర్కర్లు పెరగడంతో కంపెనీలు అదను చూసి ఆర్డర్‌కు చెల్లించే రేట్లను మరింత తగ్గించాయి.సాధారణ రోజుల్లో గిగ్ వర్కర్లు 12-18 ఆర్డర్లను కలిగి ఉంటే.. పండుగ సీజన్‌లో ఇది 22-32కు చేరిందని అడెకో ఇండియా డైరెక్టర్, జనరల్ స్టాఫింగ్ హెడ్ దీపేష్ గుప్తా తెలిపారు. క్విక్ కామర్స్‌లో ఆర్డర్‌కు చెల్లించే రేట్లు గణనీయంగా తగ్గాయన్నారు. 2024లో రూ.34 నుండి రూ.42 వరకు ఉన్న చెల్లింపులు 2025లో రూ.22-30కి తగ్గాయని గుప్తా తెలిపారు. కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు ఒక్కో డెలివరీకి రూ.15-25 మాత్రమే చెల్లిస్తున్నాయన్నారు. పీక్ అవర్స్‌లో రూ.13-15 సర్జ్ బోనస్‌లు అందిస్తున్నాయన్నారు. కానీ భారీ ట్రాఫిక్ కారణంగా వర్కర్లు పూర్తి చేయగల ఆర్డర్ల సంఖ్య తగ్గడంతో ఈ ప్రయోజనాలతో పెద్ద ప్రయోజనం లేదని అంటున్నారు.పని గంటలపై ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని టీమ్‌లీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణియన్ అనంత నారాయణన్ పేర్కొన్నారు. సాధారణంగా 8-10 గంటలతో పోల్చితే పండుగ సీజన్‌లో షిఫ్ట్‌లు 12-14 గంటలకు పెరిగాయన్నారు. తక్కువ చెల్లింపు, అధిక పని గంటలు గిగ్ వర్కర్లను ఆందోళన గురి చేస్తోన్నాయన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఆవేదనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

వరసగా ఐదోరోజూ నష్టాల్లోనే..

ముంబయి:

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ గురువారం కూడా నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25వేల దిగువకు చేరింది. గురువారం నిఫ్టీ 166.05 పాయింట్ల నష్టంతో 24,890.85 వద్ద ముగిసింది. అలాగే సెన్సెక్స్ ఉదయం 81,574.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,715.63) నష్టాల్లో ప్రారంభమైంది. ప్రారంభంలో కాసేపు లాభాల్లోకి వచ్చినా రోజంతా నష్టాల్లోనే కదలాడింది. చివరికి 555.95 పాయింట్ల నష్టంతో 81,159.68 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో బిఇఎల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌ల్లో జపాన్ మినహా మిగిలిన మార్కెట్‌లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్‌లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్లు, బంగారం ఔన్సు 3758 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మదుపర్ల సంపదగా భావించే బిఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించి రూ.457.4 లక్షల కోట్లకు చేరింది. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, హెచ్-1బీ వీసా రుసుము పెంపు, ట్రంప్ సుంకాలు వంటి ఆందోళనల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలూ ప్రభావం చూపాయి.



చైతన్య రథం, స్వర్గ రథం సేవల కోసం రూ. లక్ష విరాళం ప్రకటించిన ప్రముఖులు తోట రఘు: సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు

?(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 05, 2026)



?ఆత్మకూరు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా ప్రయోజనార్థం నిర్వహించే చైతన్య రథం, స్వర్గ రథం సేవల కోసం గ్రామానికి చెందిన ప్రముఖులు తోట రఘు (తండ్రి: మల్లయ్య) రూ. 1,00,000/- (అక్షరాలా ఒక లక్ష రూపాయలు) భారీ ఆర్థిక విరాళాన్ని అందజేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, పాలక వర్గాన్ని అడుగగా వారు పెద్ద మనసుతో స్పందించి సేవలకు అనుమతించడంతో, తోట రఘు గ్రామాభివృద్ధి, ప్రజా సేవ పట్ల ప్రత్యేక శ్రద్ధతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ నిధులను సమర్పించారు.

?ఈ ఆర్థిక విరాళం ద్వారా గ్రామంలో రెండు రకాల సేవలను పకడ్బందీగా నిర్వహించనున్నారు. అందులో మొదటిది చైతన్య రథం కాగా, దీని ద్వారా గ్రామంలో ప్రజా చైతన్యం, సామాజిక అవగాహన, ప్రభుత్వ పథకాల ప్రచారం, అత్యవసర ప్రజా అవసరాల నిర్వహణ చేపడతారు. రెండవది స్వర్గ రథం (వైకుంఠ రథం) కాగా, గ్రామంలో ఎవరైనా మరణించిన సందర్భంలో పార్థివ దేహాన్ని నివాసం నుండి వైకుంఠ ధామం (శ్మశాన వాటిక) వరకు గౌరవప్రదంగా తరలించేందుకు అంతిమ యాత్ర వాహన సదుపాయాలు, మార్గ నిర్వహణ పనులను చూసుకుంటారు. గ్రామ ప్రజల సంక్షేమం, అత్యవసర అవసరాల నిమిత్తం తోట రఘు అందించిన ఈ సాయం గ్రామస్తులందరికీ విశేష ప్రయోజనం చేకూరుస్తుందని సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు తెలిపారు. గ్రామాభివృద్ధికి తమ వంతు బాధ్యతగా తోడ్పడిన దాత తోట రఘుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతీయ టెన్నికాయిట్ టోర్నమెంట్‌కు ఎంపికైన క్రీడాకారులను అభినందించిన హనుమకొండ డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

?(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 05, 2026)





?జమ్మూ కాశ్మీర్‌లో జరగబోయే జాతీయ స్థాయి టెన్నికాయిట్ టోర్నమెంట్‌కు ఎంపికైన ఉమ్మడి జిల్లా క్రీడాకారులను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గురువారం తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. తెలంగాణ టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ జీహెచ్ఎంసీ ప్లేగ్రౌండ్‌లో ఇటీవల నిర్వహించిన 10వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్-2026 పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈ నియామకానికి ఎంపికయ్యారు. స్టేట్ టెన్నికాయిట్ అసోసియేషన్ ట్రెజరర్, హనుమకొండ జిల్లా సెక్రెటరీ అల్వాల రాజ్ కుమార్, ఉమ్మడి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ట్రెజరర్ ఎండి జహూర్‌ల ఆధ్వర్యంలో క్రీడాకారులు డిసిసి అధ్యక్షుడిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ నెల 17 నుండి 21 వరకు జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించబోయే జాతీయ పోటీల్లో వీరు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

?ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికైన బాలికల విభాగంలో పరకాల టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాల విద్యార్థిని జి. నవ్య (5వ స్థానం), చిట్యాల టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన బి. జ్యోతి (6వ స్థానం), ఎల్కతుర్తి టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జూనియర్ కళాశాలకు చెందిన పి. ప్రవీణ (7వ స్థానం), హసన్‌పర్తి గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన టి. అక్షయ (8వ స్థానం) నిలిచారు. బాలుర విభాగంలో నర్సంపేట సైనిక్ స్కూల్ విద్యార్థి ఎమ్. యశ్వంత్ (1వ స్థానం), కరుణాపురం ఎంజేపీ విద్యాలయానికి చెందిన డి. వంశీ కృష్ణ (2వ స్థానం), ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన డి. సాయినాథ్ (3వ స్థానం), కరుణాపురం ఎంజేపీ విద్యాలయానికి చెందిన ఎ. పునీత్ కుమార్ (4వ స్థానం), ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన జి. ఆకాష్ (5వ స్థానం), జకారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన జె. శ్రవణ్ (6వ స్థానం), ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన ఎ. సాంబశివరావు (7వ స్థానం) జాతీయ పోటీలకు ఎంపికయ్యారు.

?ఈ సందర్భంగా క్రీడాకారుల మెరిట్ సర్టిఫికెట్లను పరిశీలించిన డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. జమ్మూ కాశ్మీర్ పోటీల్లో విజయం సాధించి ప్రాంత కీర్తిని చాటాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు వారి శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఉద్యమంతోటే తెలంగాణలో ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయడానికి. తెలంగాణ మంత్రివర్గం తీర్మానం చేసినందుకు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ తరఫునుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యమ వందనాలు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ. ఎరుకల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని. ఎరుకల ప్రజలు రాజకీయంగా. విద్య పరంగా. ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందడానికి ముందుండి పోరాడుతున్న తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ మొదటినుండి ఎస్టి కమిషన్ ఏర్పాటు చేయాలని మొదటి ఏజెండాగా తీసుకొని పోరాడిన ఫలితమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయడానికి దీని సందర్భంగా ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాము

లోకిని రాజు రాష్ట్ర అధ్యక్షుడు కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూతాడి రవికుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఐక్యతను చాటిచెప్పే ఆత్మీయ కలయిక: కార్తీకమాస వనభోజనాల మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణలో ఈగ మల్లేశం

?(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 05, 2026)



?తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పద్మశాలీల కార్తీక మాస వనభోజనాల మహోత్సవ పోస్టర్‌ను అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం గురువారం ఆవిష్కరించారు. హసన్‌పర్తిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఎర్రగట్టు గుట్ట వద్ద నవంబర్ 29న ఆదివారం ఉదయం ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకలకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలి బంధువులు, మహిళలు, యువతీ యువకులు కుటుంబ సమేతంగా తరలివచ్చి దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

?ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ, మార్కండేయుని జీవితం సమాజానికి ఆదర్శమని, మానవాళికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అచంచలమైన శివభక్తి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో మృత్యువునే జయించి చిరంజీవిగా నిలిచిన ధీశాలి మార్కండేయుడని కొనియాడారు. ఆయన చూపిన భక్తి, ధర్మ మార్గంలో నడుస్తూ, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. కార్తీక మాస వనభోజనాల మహోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, కుల బాంధవులందరి ఆత్మీయ కలయిక అని, సంస్కృతిని, సమాజ ఐక్యతను చాటిచెప్పే వేదిక అని తెలిపారు. ఆరాధ్య దైవం శ్రీ మార్కండేయ స్వామి ఆశీస్సులతో సాంప్రదాయాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు వారసత్వాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఆత్మగౌరవ సంబురంలో కుల బాంధవులందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

?ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాలా నరేందర్, వైద్యం రాజగోపాల్, రాష్ట్ర కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి వెంగళ వేణుగోపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు బొప్ప శంకర్, గుర్రపు కోటేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కేదాసి వెంకటేశ్వర్లు, దిడ్డి రమేష్, పాము శ్రీనివాస్, గుర్రపు చంద్రశేఖర్, ధూంపేట నరేందర్, గజ్జెల అమరేందర్, దేవులపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

?

క్రీడల హబ్ గా తెలంగాణ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 కు తెలంగాణ సిద్ధం


డిసెంబర్ 11 నుండి 22 వరకు తెలంగాణ లో జరగనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్
వేలాది మంది యువ క్రీడాకారులు 2 వేలకు పైగా కోచలు మరియు అధికారులు
అత్యుత్తమ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణం
రాష్ట్ర కోటలో మన సంప్రదాయ క్రీడ కర్రసాములు చేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ
క్రీడాకారులకు మెరుగైన వసతి మరియు శిక్షణ సౌకర్యాలు
హైదరాబాద్ తో పాటు ఆరు నగరాల్లో 20 వేదికలపై 27 రకాల క్రీడా పోటీలు



యువ క్రీడాకారులు ప్రతిభకు పట్టం. ఒలంపిక్స్ పతకాలే మన లక్ష్యం
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో రైతన్నకు భరోసా

25 లక్షల మంది రైతులకు రూ.21,000 కోట్ల రుణమాఫీ
రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతన్నకు అప్పుల భారం నుంచి విముక్తి కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది
రైతు కష్టాన్ని గుర్తించి, రైతు కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలుస్తోంది
మాటలకే పరిమితం కాకుండాచేతల్లో రైతు సంక్షేమం
రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది
రైతు సంక్షేమమే మా ప్రాధాన్యం
రైతు అభ్యున్నతే మా లక్ష్యం
జీఎంర్ దేవరకద్ర శాసనసభ్యులు
టీం జీఎంర్



తుంగతుర్తి శాసనసభ్యులు గౌ×× శ్రీ మందుల సామేలు
గారి తేది 06.11.2026 శుక్ర వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.

ఉదయం 10.30 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ,వార్డు యందు శ్రీమతి భూతం పద్మ భర్త రాంబాబు గారి మరియు 6వ ,వార్డు యందు శ్రీమతి ముసురం సోమక్క భర్త సత్తయ్య గారల నూతన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

ఉదయం 11.30 గంటలకు

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో విద్యాశాఖ నిధులతో 5.30 కోట్ల నిర్మించు నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల ,తిరుమలగిరి భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 12.30 గంటలకు నాగారం మండలం వర్ధమాను కోట గ్రామంలోనీ కేజీబీవీ పాఠశాల, వర్ధమానుకోట, పాఠశాల యందు నూతనంగా నిర్మించు ప్రహారీ గోడ నిర్మాణ శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 1.00 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, తిరుమలగిరి యందు జరిగే తిరుమలగిరి మండల గ్రామ సర్పంచ్ లు, ముఖ్య కార్యకర్తల ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 3.00 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్, సూర్యాపేట యందు జరిగే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల నమోదు సమీక్ష సమావేశంలో పాల్గొంటారు.

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు , సంబంధిత అధికారులు, గ్రామ సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు,నూవీజ, ్రూజూ చైర్మన్ లు ,డైరెక్టర్లు, ×చీఖజ, సేవాదళ్, చీఖ×, సోషల్ మీడియా గ్రామశాఖ అధ్యక్షులు శాఖ గ్రంథాలయం చైర్మన్లు, ఆత్మ కమిటీ చైర్మన్,అనుబంధ సంఘాల నాయకులు, ప్రింట్ ఉ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.







ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ వి ఎం) భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదామును తనిఖీ చేశార రు. గోదాం వద్ద అప్రమత్తంగా కాపలా ఉండాలని, కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు నుండి గోదాం వరకు గార్డు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా కలెక్టరేట్ కార్యాలయంలో కి రాత్రి సమయంలో ఎవరు ప్రవేశించకుండా ప్రధాన ద్వారాన్ని,గేటును మూషించాలని,అలాగే గోడౌన్ గేటును తాళం వేసి ఉంచాలని చెప్పారు. గోడౌన్ లోని సిసి టీవీని కలెక్టర్ తనిఖీ చేసి సి సి కెమరాలన్ని నిరంతరం పనిచేసే విధంగా జాగ్రత్తలు తీసుకో వాలని గార్డును ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచన





నల్లగొండ, నవంబర్ 5 (అన్వేషనేత్రం ప్రతినిధి):

నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బైరెడ్డి హేమలత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీరాములు గౌడ్‌తో పాటు 18 మంది పాలకవర్గ సభ్యులను మంత్రి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా నూతన పాలకవర్గం అంకితభావంతో పనిచేసి రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి సాధారణమైనది కాదని, రైతులకు సంబంధించిన కీలక బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. రైతుల సమస్యలను గుర్తించి, వారి పంటలకు గిట్టుబాటు ధర లభించేలా చూడటంతో పాటు పంటల కొనుగోళ్ల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, మార్కెటింగ్ వ్యవస్థ అభివృద్ధికి అప్పటి ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు దోహదపడ్డాయని మంత్రి పేర్కొన్నారు.

పట్టుదలతో చదివితే పోలీసు ఉద్యోగాలు సాధించవచ్చు

నిరుద్యోగ యువతకు మంత్రి కోమటిరెడ్డి పిలుపు.. ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ





నల్లగొండ,నవంబర్ 5 (అన్వేషనేత్రం ప్రతినిధి):

పోలీసు శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత కష్టపడి చదివి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కూడా తనవంతు సహకారం అందిస్తానని, విద్యార్థులు, నిరుద్యోగ యువత లక్ష్య సాధనకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే విజయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తొలి ప్రయత్నంలో విజయం దక్కకపోయినా నిరుత్సాహపడకుండా మరింత పట్టుదలతో మళ్లీ ప్రయత్నించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ తరపున ఉచితంగా అధ్యయన సామగ్రిని మంత్రి పంపిణీ చేశారు.



పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి




?(పరకాల – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 05, 2026)

?పరకాల నియోజకవర్గ పరిధిలోని పలు శుభకార్యాల్లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ?గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ బొల్లికుంట గ్రామానికి చెందిన పసునూరి రోజా -- యాకయ్య దంపతుల కుమారుడు కళ్యాణ్ -- సౌజన్య వివాహ వేడుకకు ఆయన హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా గీసుగొండ మండలం కొనాయిమాకుల గ్రామానికి చెందిన పోలీస్ వెంకటేష్ -- విజయ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినోలో ఉద్యాన పంటల రక్షణకు ముందస్తు జాగ్రత్తలు: జిల్లా ఉద్యాన అధికారి పి. కమలాకర్ రెడ్డి

?(ఆత్మకూరు – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 05, 2026)

?ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకుని ఉద్యాన పంటలను కాపాడుకునేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని హనుమకొండ జిల్లా ఉద్యాన అధికారి పి. కమలాకర్ రెడ్డి సూచించారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామంలో పరకాల డివిజన్ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో నేపథ్యంలో ఉద్యాన పంటల యాజమాన్యంపై గురువారం రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉద్యాన అధికారి పి. కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతల వల్ల మామిడి, ఆయిల్ పామ్, అరటి, మిరప పంటలకు నష్టం వాటిల్లకుండా నీటి యాజమాన్యంలో



డ్రిప్ పద్ధతి, మల్చింగ్, సేంద్రియ ఎరువుల వాడకం తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. ?శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జేవీఆర్ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఏ. ప్రశాంత్ మాట్లాడుతూ రైతులు నేల పరీక్షల ఆధారంగానే సమతుల్య ఎరువులను వాడాలని, పరిమితంగా ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా సాగు చేస్తున్న లిల్లీ, అరటి పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సాంకేతిక సూచనలు అందజేశారు. ?ఈ కార్యక్రమంలో పరకాల డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్, అక్కంపేట సర్పంచ్ ముద్దం సాంబయ్య, అగ్రహంపహాడ్ సర్పంచ్ గంగుల మహేందర్, సీతారాంపూర్ సర్పంచ్ పెండ్లి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవళిక, ఉద్యాన విస్తరణ అధికారి దేవేందర్, ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ ప్రవీణ్ కుమార్, అరుణ్, రంజిత్, రైతులు పెండ్లి శంకర్, రాదరపు రాజు, యశాల రవీందర్, సంజీవ రెడ్డి, అనంత రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ. 10 కోట్ల నిధులతో అక్కంపేట అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

?(ఆత్మకూరు – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 05, 2026)

?తెలంగాణ భావజాల వ్యాప్తికర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ స్వగ్రామం అక్కంపేట అభివృద్ధికి మహర్దశ పట్టనుంది. ఆచార్య జయశంకర్ స్వగ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అక్కంపేట గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 10 కోట్ల నిధులను మంజూరు



చేయగా, ఆ నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ బుధవారం శంకుస్థాపన చేశారు.

?గ్రామంలో పర్యటించిన కలెక్టర్, ముందుగా బీవీజీ రామ్ (డీఎ+ =ూవీ) పథకం కింద నిర్మించనున్న కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం అధికారులతో సమీక్షిస్తూ, గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తదనంతరం గ్రామంలోని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో నేరుగా సంభాషించారు. విద్యార్థులకు అన్ని రకాల సామర్థ్యాలు లభించేలా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి తనిఖీ చేశారు.

?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దం సాంబయ్య, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో విజయ్ కుమార్, వ్యవసాయాధికారి యాదగిరి, పీఆర్ ఏఈ బాబురావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రంజిత్, ఎంపీఈవో రాజిరెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.


బాస్కెట్ బాల్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కండె వరుణ్ తేజ్

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని పిఎం శ్రీ తెలంగాణ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కండె వరుణ్ తేజ్ బాస్కెట్ బాల్ అండర్-14 విభాగంలో తన ప్రతిభను చాటుకున్నాడు. నవంబర్ 4న నిర్మల్ లో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, నవంబర్ 13న కరీంనగర్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, పీఈటీ ఎం చిన్నక్క లు విద్యార్థిని అభినందించి, రాష్ట్రస్థాయి పోటీలలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

?(హనుమకొండ – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 05, 2026)

?"నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని గర్వంగా చాటుతూ, నిజాం నిరంకుశ పాలనకు తన కలంతో ఎదురొడ్డి తెలంగాణ ఆత్మగౌరవాన్ని అక్షరాల్లో ఆవిష్కరించిన మహాకవి, ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్యుల వర్ధంతి సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, తన పదునైన సాహిత్యంతో ప్రజల్లో విప్లవాత్మక చైతన్యం నింపి, తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు దాశరథి అని కొనియాడారు.



ఆయన అందించిన సాహిత్యం, ఆశయాలు, విప్లవాత్మక రచనలు సమాజానికి ఎల్లప్పుడూ చిరస్మరణీయంగా నిలుస్తాయని గుర్తుచేసుకున్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన మంత్రి సీతక్క

(గోవిందరావుపేట – అన్వేషనేత్రం దినపత్రిక, నవంబర్ 05, 2026)

గ్రామీణ యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలనే ఉన్నత లక్ష్యంతో పస్రాలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గురువారం వైభవంగా ప్రారంభించారు. విశ్వప్రగామి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రస్తుత ఆధునిక పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు సాంకేతిక విద్యలో పూర్తి స్థాయి నైపుణ్యం సాధించాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఖరీదైన కంప్యూటర్ కోర్సులు అభ్యసించలేని పేద విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇలాంటి ఉచిత శిక్షణ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.







తుంగతుర్తి నియోజకవర్గం

భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి నానమ్మ శ్రీమతి రంగనాయకమ్మ (96) గారు మృతి చెందగా, శాలిగౌరారం మండల కేంద్రంలో ఆమె పార్థివదేహానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





తుంగతుర్తి నియోజకవర్గం

భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి నానమ్మ శ్రీమతి రంగనాయకమ్మ గారు మృతి చెందిన నేపథ్యంలో, శాలిగౌరారం మండల కేంద్రంలో ఆమె అంతిమ యాత్రలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు, తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామేల్ గారు, ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రభుత్వ విప్ శ్రీ అద్దంకి దయాకర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఆమె అంతిమ యాత్రలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనగాం జిల్లా

బచ్చన్నపేట: తెలంగాణ ఉద్యమకారుడు, జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన లక్ష్మణ్ గౌడ్ గారు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడటం తీవ్ర విషాదకరమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు , జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఆదేశాల మేరకు గురువారం లక్ష్మణ్ గౌడ్ నివాసానికి వెళ్లిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారు , జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గారు , ఎమ్మెల్సీ, మండలి ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ గారు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబంలో ఒకరికి



ఉద్యోగం కల్పించడం, పిల్లల చదువుల బాధ్యత తీసుకోవడంపై ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు









నకిరేకల్ నియోజకవర్గం

చిట్యాల మండలం, చిన్న కాపర్తి, అరేగూడం, పెద్దకాపర్తి, గ్రామాల్లో ఖూజూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనగల్ కెవిఆర్ సోషల్ మీడియా న్యూస్:- రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం దళారుల బారిన పడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

"డీఆర్డీఓ ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి"

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందేలా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా డీఆర్డీఓ ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి, తమ కష్టానికి తగిన ధర పొందాలని పిలుపునిచ్చారు.

ఈరోజు కనగల్ మండలంలోని తేలకంటిగూడెం, కుమ్మరిగూడెం, కనగల్, మదనాపురం, జి.యడవల్లి, రేగట్టే, షాబ్దులాపురం, పగిడిమర్రి, దోరపల్లి, లింగాలగూడెం, పర్వతగిరి, అమ్మగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని కేంద్రాల నిర్వాహకులకు స్పష్టం చేశారు. రైతుల నుంచి అదనపు ఖర్చుల పేరుతో ఎలాంటి వసూళ్లు చేయకూడదని, సీరియల్ పద్ధతిని తప్పనిసరిగా పాటిస్తూ ఒక్కో ధాన్యం బస్తాను 40.7 కిలోల చొప్పున తూకం వేయాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు ప్రైవేటు



వ్యాపారులు, దళారులను ఆశ్రయించి నష్టపోకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యం విక్రయించాలని తెలిపారు.

రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని, ప్రభుత్వ మద్దతు ధర ప్రతి అర్హత కలిగిన రైతుకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఆర్డీఓ ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి సూచించారు. ఆయా కార్యక్రమంలో నల్లగొండ ఆర్టిఏ నెంబర్ కూసుకుంట్ల రాజారెడ్డి , కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి , ఏపీఎం దాసరి మహేశ్వర్ రావు, సర్పంచులు పర్సనబోయిన వెంకటేశం, బైరు నాగమణి నాగయ్య, బక్క ఎల్లమ్మ, పగిడిమర్రి నాగమణి, కదిరి సైదులు, కొండ రవళి, సీసీలు ప్రభాకర్, విజయలక్ష్మి, ఇద్దయ్య, పి.నిజాత, వి బి కే లు ధాన్యం కేంద్ర నిర్వాహకులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు ,యువజన కాంగ్రెస్ నాయకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతు పక్షపాతి

దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి వినూత్న ఆలోచనతో నాడు రైతులకు ఉచిత



విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్‌ది

శ్రీశైలం ఎడమగట్టు కాలువప్రాజెక్ట్ పూర్తయితే ఎలాంటి తీవ్ర కరవు వచ్చినా సరే, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీటి కొరత అనే మాటే ఉండదు.





నల్లగొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా 11వ డివిజన్ పరిధిలోని మామిళ్లగూడ మీదుగా కతాల్‌గూడ నుంచి రాజీవ్ స్వగృహ వరకు రూ. 10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు, ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. నల్లగొండ పట్టణాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని మంత్రి గారు అన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి న్యాయం చేస్తా: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ, నవంబర్ 5 (అన్వేషనేత్రం ప్రతినిధి):

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. వారి డిమాండ్లను రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వైద్యారోగ్య శాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలోని 78 కేడర్లలో గత 20 ఏళ్లకు పైగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వారు కోరారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి కేడర్‌కు వేతనాలను నిర్ణయించి పూర్తి స్థూల వేతనం చెల్లించాలని, ముందస్తు సమాచారం, సమ్మతి లేకుండా కాంట్రాక్టు ఉద్యోగులను ఔట్‌సోర్సింగ్ సంస్థలకు బదిలీ చేసే జీవో 1195ను పునఃపరిశీలించాలని కోరారు.

ఔట్‌సోర్సింగ్ సంస్థలను రద్దు చేసి ఉద్యోగులందరినీ రాష్ట్ర ఆరోగ్య సంఘం పరిధిలోనే కొనసాగించాలని, నేరుగా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నెల ఐదో తేదీలోపు జీతాలు చెల్లించడం, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగుల ఆరోగ్య పథకం వర్తింపజేయడం, ఏటా ఐదు శాతం వేతన పెంపుతో పాటు ఎనిమిది శాతం విధేయత బోనస్ అందించడం, మహిళా ఉద్యోగులందరికీ 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు.


ఉద్యోగి మరణిస్తే కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని, జీవో 60ను తక్షణమే అమలు చేసి భద్రతా సిబ్బంది, సహాయక సిబ్బంది, తాత్కాలిక కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న ఎనిమిది నెలల వేతన సవరణ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు దయానంద్, హరిప్రియ, రాంబాబు, వెంకటేశం, గణేష్, టి.రవి, సూక్ష్మజీవ శాస్త్రవేత్త ఉపేందర్, భౌతిక చికిత్స నిపుణురాలు ప్రియాంక, వైద్యాధికారులు మౌనిక, ప్రతిభ, దంత వైద్య సాంకేతిక నిపుణుడు శ్రీనివాస్, ఎండీ ఖలీమ్‌తో పాటు బహుళ ఆరోగ్య కార్యకర్తలు, ఔషధ విక్రేతలు, సహాయక నర్సు మంత్రసానులు, ఇతర ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఆక్షింపేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట



మరో సిరీస్ నుంచి హార్దిక్

పాండ్యా అవుట్

ఆస్ట్రేలియా ఎ జట్టుతో పుదుచ్చేరి వేదికగా జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత ఎ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తాజా గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. అతని స్థానంలో ముంబైకి చెందిన సూర్యాంశ్ షెడ్గె ఎంపికయ్యాడు. ఈ నెల 6, 9, 11 తేదీల్లో టీమిండియా ఏ– ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య ఈ మ్యాచ్ లు జరుగనున్నాయి. తన సత్తా నిరూపించుకోవడానికి షెడ్గెకు సువర్ణావకాశాన్ని లభించినట్టయింది. హార్దిక్ పాండ్యాను వరుస గాయాల బెడద వదలట్లేదు. బెంగళూరు నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ టెస్ట్ సందర్భంగా అతని కుడి పిక్క భాగంలో తీవ్ర అసౌకర్యం తలెత్తింది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి మైల్డ్ ఇంట్రామెడుల్లరీ ఎడెమా సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఫలితంగా.. రాబోయే న్యూజిలాండ్ పర్యటనకు సైతం అతను ఎంపిక కావడం అనుమానమే. ఈ సిరీస్ కంటే ముందే పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే పాండ్యా సుదీర్ఘ నిరీక్షణకు మళ్లీ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యాతో పాటు హర్షిత్ రాణా కూడా ఇప్పట్లో కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. గాయం కారణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో ఉంటోన్నాడీ ఫాస్ట్ బౌలర్. దీనివల్ల ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సిరీస్ లను చేజార్చుకోవాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్ కూ దూరం అయ్యాడు. ప్రస్తుతం అతని ఫిట్ నెస్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే న్యూజిలాండ్ పర్యటనకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చని చెబుతున్నారు.అటు షెడ్గె కూడా కొంతకాలం పాటు గాయాలతో సతమతం అయ్యాడు. కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. దేశవాళీ టోర్నీలకు దూరం అయ్యాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో గడిపాడు. తాజాగా అతను పూర్తి ఫిట్ నెస్ సాధించడంతో బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది పరీక్షల అనంతరం పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు నిర్ధారణ కావడంతో నేరుగా పుదుచ్చేరిలో ఉన్న భారత–ఎ తో చేరాడు. ఈ ఏడాది ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనల్లో భారత్ తరఫున మూడు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు సూర్యాంశ్. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోనూ భారత్ 'ఎ' తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడీ ఆల్ రౌండర్. అక్కడ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి అయిదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా తరహాలోనే బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ రాణించే సత్తా అతనికి ఉంది.





ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదు

వచ్చే ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డే క్రికెట్ వరల్డ్ కప్ పై టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిన్న వెస్టిండీస్ తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో గిల్.. వచ్చే వరల్డ్ కప్ లో జట్టు కూర్పుపై ఈ వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ కోసం టీమ్ లో ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదని, త్వరగా కుదురుకోవాల్సి ఉందని జట్టులో ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. విండీస్ తో సిరీస్ గెల్చుకున్నా, మూడో వన్డేలో ఓటమి తర్వాత గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజాయితీగా చెప్పాలంటే, ప్రయోగాలు చేయడానికి అంత సమయం లేదన్నాడు. తాము ఆడాలనుకుంటున్న జట్టు కూర్పుతోనే బరిలోకి దిగాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. తదుపరి సిరీస్ నాటికి తమకు కావాల్సిన ఆటగాళ్లందరూ అందుబాటులోకి వస్తారని ఆశిస్తున్నానని గిల్ తెలిపాడు. ప్రపంచ కప్‌లో తాము ఏ కూర్పుతో ఆడాలనుకుంటున్నామో, ఆ కూర్పుతోనే ఆడటం ప్రారంభించాలనుకుంటున్నామని తేల్చిచెప్పేశాడు. వాస్తవానికి విండీస్ తో సిరీస్ జరుగుతున్న సమయంలోనే 2026 ఆసియా క్రీడలు కూడా జరగడంతో, ఆ జట్టులో సభ్యుడిగా ఉన్న టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే గాయం కారణంగా హార్దిక్ పాండ్యా కూడా జట్టుకు అందుబాటులో లేడు. వివిధ కారణాల వల్ల ఆటగాళ్లు జట్టుకు దూరమవ్వడం నిరాశ కలిగించే విషయమని గిల్ అభిప్రాయపడ్డాడు. దీంతో రాబోయే సిరీస్ లకు బుమ్రా, హార్దిక్ లను జట్టులోకి తీసుకుని ఆడించేందుకు గిల్ సిద్ధమవుతున్నాడు.

RNI.No. TELTEL/2010/32434
ఆక్షింపేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



సక్సెస్ మాత్రం అందుకోలేకపోతున్నారు

పాయల్ రాజ్‌పుత్‌కు ఆఫర్లు తగ్గాయా? ఒకే ఒక్క సినిమాతో స్టార్‌గా మారి.. ఇప్పుడు మళ్లీ గట్టిగా ప్రయత్నిస్తున్న ఈ హీరోయిన్ తెలుగు సినీ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు పాయల్ రాజ్‌పుత్. అందం, గ్లామర్‌తో పాటు నటనతోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ.. కెరీర్ ప్రారంభంలోనే భారీ సక్సెస్‌ను అందుకుంది. అయితే ఆ తర్వాత అదే స్థాయిలో వరుస విజయాలను అందుకోలేకపోయింది. దీంతో ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా కనిపించిన పాయల్.. ఇప్పుడు ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటోంది. పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌ను 'ఆర్ 100'కు ముందు.. ఆ తర్వాత అని చెప్పుకోవచ్చు. 2018లో అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంచలన విజయాన్ని అందుకోవడంతో పాయల్ ఒక్కసారిగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఆమె పోషించిన ఇందు పాత్ర ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. ముఖ్యంగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో పాయల్ చూపించిన నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. పాయల్ కూడా పలుమార్లు 'ఆర్ 100' తన జీవితాన్ని మార్చేసిన సినిమా అని చెప్పుకొచ్చింది. 'ఆర్100' తర్వాత పాయల్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు మాత్రం ఆమెకు ఆశించిన స్థాయిలో విజయాలను అందించలేకపోయాయి. 'సీత', 'ఆర్ డీ ఎక్స్ లవ్', 'వెంకీ మామ', 'డిస్కో రాజా', 'అనగనగా ఓ అతిధి', 'తీస్ మార్ ఖాన్', 'జిన్నా', 'మయా పేటిక', 'రక్షణ' వంటి చిత్రాల్లో నటించినప్పటికీ.. 'ఆర్ ఎక్స్ 100' స్థాయి ఇంపాక్ట్ మాత్రం మరోసారి రాలేదు. ఆర్ 100 తర్వాత పాయల్‌కు మరోసారి బలమైన గుర్తింపు తీసుకొచ్చిన సినిమా 'మంగళవారం'. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో షైలుగా ఆమె చాలా విభిన్నమైన పాత్రను పోషించింది. ఈ పాత్ర కోసం మానసికంగా, భావోద్వేగంగా చాలా కష్టపడాల్సి వచ్చిందని పాయల్ స్వయంగా చెప్పింది. 'మంగళవారం' తన కెరీర్‌లో మరో ముఖ్యమైన చిత్రంగా నిలిచింది. ఈ సినిమా ద్వారా తాను కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాదని పాయల్ నిరూపించుకునే ప్రయత్నం చేసింది. కానీ స్టార్ హీరోయిన్ స్థాయిలో వరుసగా భారీ కమర్షియల్ సినిమాలు, పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం మాత్రం తగ్గింది. దీనిపై గతంలో పాయల్ కూడా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. 'ఆర్100'లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర చేయడం వల్ల ప్రేక్షకులు, దర్శకులు తనను అదే తరహా పాత్రల్లో ఊహించి ఉండొచ్చని ఆమె అభిప్రాయపడింది. తాను అన్ని రకాల పాత్రలు చేయాలనుకుంటున్నానని, ఇంకా తనకు చాలా దూరం వెళ్లాల్సి ఉందని చెప్పింది. రీసెంట్ గా లీడర్ అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది.



'ఫౌజీ' కంటే ముందు స్పిరిట్..

ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్, రెబల్ స్టార్ ప్రభాస్ చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. వాటిలో 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. అయితే... ఆ సినిమాల విడుదల విషయంలో కాస్త కన్ఫ్యూజన్ నెలకొంది. దానికి ప్రభాస్ తెర దించినట్టు తెలిసింది. థియేటర్లలోకి 'ఫౌజీ' కంటే ముందు 'స్పిరిట్'ను తీసుకు రావాలని ప్లాన్ చేశారట. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న సినిమా 'ఫౌజీ'. తొలుత ఈ ఏడాది (2026) డిసెంబర్ మొదటి వారంలో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. కానీ, ఆ తేదీకి సినిమా రావడం కష్టమని చిత్ర నిర్మాతలలో ఒకరైన 'మైత్రీ మూవీ మేకర్స్' రవిశంకర్ యలమంచిలి తెలిపారు. దాంతో ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' విడుదల సైతం వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని ఫిల్మ్ నగర్ సర్కిళ్ళలో వినిపించింది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434